విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 21 నవంబర్ 2023 8పేజీలు



తిరుమలలో ఘరానా దళారి అరెస్ట్

లైఫ్ టైమ్ దోనర్ని చేస్తానంటూ ఓ అడ్వకేట్‌కి రూ.28 లక్షలు టోకరా

- మాజీ పాలకమండలి సభ్యునికి మాజీ పిఆర్ఓ నిర్వాకం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో విఐపి భక్తులను మోసగిస్తూ లక్షల్లో దండుకుంటున్న ఓ ఘరానా దళారీని సోమవారం తిరుమల టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకెళితే.. కర్ణాటకకు చెందిన మాజీ పాలకమండలి సభ్యుని పిఆర్ఓగా గతంలో పనిచేసిన హెచ్. మారుతి (29) కర్ణాటక కు చెందిన నలుగురి వ్యక్తులకు శ్రీవాణి దర్శనం టికెట్లు ఇప్పిస్తానని రూ. 42 వేలు వసూలు చేసి వారికి మొండి చెయ్యి చూపాడు. అలాగే బళ్లారికి చెందిన ఒక అడ్వకేట్ కు లైఫ్ టైమ్ డోనర్ అవకాశం ఇప్పిస్తానని రూ.28 లు టోకరా వేశాడు. దళారి మారుతి తాను టిటిడి పాలక మండలి సభ్యుడు అని... ఎమ్మెల్యే అని భక్తులకు ఫోన్ చేసి లైఫ్ టైమ్ డోనర్స్ టికెట్స్, వస్త్రం టికెట్స్, ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం టికెట్స్ఇప్పిస్తానని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి చాలామందిని మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దళారి మారుతి మోసాలను గుర్తించిన సదరు పాలకమండలి సభ్యుడు అప్పుడే పీఏ ఉద్యోగం నుంచి తొలగించి అతనిపై బెంగళూరులోని రజసుకుంటే

2

కృష్ణానది జలాల పున:పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేయాలి

చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ దీక్ష

విశాలాంధ్ర- చిత్తూరు: కృష్ణానది జలాల పున: పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టా లని, సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న 30 గంటల దీక్షకు సంఘీభావంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం, ఐదు కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీ చట్టాలను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజలను దగా చేసిందని త్రివంగా విమర్శించారు. ఐదు కోట్ల మంది తెలుగు ప్రజలను మోడీ ప్రభుత్వం దగా చేస్తుంటే రాష్ట్రంలో అధికారులు ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించకపోవడం శోచనీయమన్నారు ఉమ్మడి అంధ్ర రాష్ట్రంలో బచావత్ ట్రిబనల్ ప్రకారం 811 టీఎంసీలు కేటాయిస్తే, రాష్ట్ర విభజన సందర్భంగా అంధ్రప్రదేశ్ రాష్ట్రనికి 512 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 299 టీఎంసీలు కేటాయిస్తే బిజెపి మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అధికారంలోకి రావడానికి కుట్రలు పన్ని కృష్ణ జలాల పున :పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో వర్షం లేకపోవడంతో సుమారు 400 మండలాలకు పైగా కరువుతో రైతులు అల్లాడుతుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే 103 మండలాల్లో కరువు ఉందని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని నిలదీశారు . పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య కరువు ప్రాంతాలను ప్రకటించి సహాయక చర్యలు చేపడతా ఉంటే మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కరువు నివారణ చర్యలు చేపట్టకపోవడం చాలా అన్యాయం అన్నారు .ఇప్పటికైనా కరువు మండలాలు గుర్తించి కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా నది జలాల పున:పంపిణీ పై గజట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రాయల సీమ జిల్లాల్లో వలసలు, రైతుల ఆత్మహత్యలు ఆపాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ప్రజల్ని ,రైతులని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టవలసి వస్తుందని హెచ్చరిం చారు.నిరసన దీక్షలో సిపిఐ నాయకులు కే.మణి ,పి. మార్ కొండయ్య ,కే .రామమూర్తి , కే .విజయ గౌరీ, కే .రమాదేవి, కోమల, లత రెడ్డి, హెచ్. బాలాజీ రావు, పి. గజేంద్ర బాబు, ఎం .మునస్వామి , బి.బాలాజీ, యస్.రమేష్ బాబు

2

స్పందన సమస్యలన్నీ పరిష్కరించాల్సిందే

---- కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతిలోని సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ముఖ్యంగా స్పందన కార్యక్రమంలో, అదేవిధంగా డయల్ యువర్ కమిషనర్ కు వచ్చే ఫిర్యాదులు అన్నింటిని సకాలంలో పరిష్కరించాల్సిందేనని అధికారులను ఉద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత ఐఏఎస్ అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కె.బాబు పోన్ ద్వారా మాట్లాడుతూ వెంకటేశ్వర థీయోటర్ రైల్వే గేట్ వద్ద నిర్మింపబోవు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులకు టెండర్ అయినదా లేదా, ప్రస్థుతం ఏ స్టేజ్ లో వున్నదో తెలపమని, లక్ష్మీపురం సర్కిల్ వద్దనున్న శ్మశానవాటిక ఎవరి పర్యవేక్షణలో వున్నది, డి.ఆర్.మహల్ రోడ్డు కాలువలకు సంబందించి కోర్టులో కేసు నడుస్తున్నదని, దాని వివరాలు తెలపమని కోరడంతో, వాటి యొక్క వివరాలు కార్పొరేటర్ ఎస్.కె.బాబుకి పంపించమని కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 6, స్పందనకు 17 పిర్యాధులు అందగా, వాటిలో ముఖ్యంగా అక్కారం పల్లి గ్రామం వద్ద వున్న వెల్డింగ్ షాపులు వలన రాత్రి 11 గంటల వరకు శబ్ధ కాలుష్యం ఎక్కువగా ఉన్నదని, ఆ షాపులను అక్కడ నుండి తొలగించమని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద రోడ్డు పాడైందని, తిలక్ రోడ్లో రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో ట్రాఫిక్ సమస్య అధికంగా వున్నదని, అక్కడ రోడ్డు విస్తరించాలని, పూలవానిగుంటలోని తమ ఇంటి వద్ద కాలువ డ్యామేజ్ వల్ల ఇబ్బందిగా ఉందని, కాలువను సరిచేయించాలని, భవాని నగర్ శివాలయం డెడ్ అండ్ వీధిలో మురికి నీటి కాలువ సమస్య తీవ్రంగా ఉన్నది పరిష్కరించమని, కొన్ని చోట్ల టిడిఆర్ బాండ్ల గురించి వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికార్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రద్దీ ప్రాంతాల్లో పక్కాగా పారిశుద్ధ్య పనులు

---- కమిషనర్ అరుణ ----

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఎన్టీఆర్ బస్టాండ్ లోని కూరగాయల మార్కెట్, పాత కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లను అకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల మార్కెట్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. మార్కెట్లలో జనం తిరిగే ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పలువురు దుకాణదారులతో స్వయంగా మాట్లాడారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయవద్దని, దుకాణాల వద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకొని అందులో వేయాలన్నారు. వీటిని పారిశుద్ధ్య కార్మికులకు అందివ్వాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని అవగాహన కల్పించారు. కమర్షియల్ ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం అంశాలపై

2

31మంది స్మగ్లర్లు అరెస్టు

15ఎర్రచందనం దుంగలు, వాహనాలు, గొడ్డళ్లు స్వాధీనం

టాస్క్ ఫోర్సు ఎస్పీ కే. చక్రవర్తి

విశాలాంధ్ర -తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) ప్రకాశం జిల్లా సంతనూతలపాడు వద్ద 30మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి తెలిపారు. ఆయన సోమవారం టాస్క్ ఫోర్సు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వీరి నుంచి 15ఎర్రచందనం దుంగలు, 20గొడ్డఃళ్లు, 20 సెల్ ఫోన్లు, టాటా కంపెనీ లారీ, బొలెరో వాహనంతో పాటు రూ.24వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్నూలు రేంజి డీఐజీ ఎస్ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారంతో ఆర్ఎస్ఐలు వినోద్ కుమార్, విశ్వనాథ్ టీమ్ ఆదివారం ఒంగోలు చేరుకున్నారు. ఒంగోలు - చీమకుర్తి రోడ్డు వద్ద సంతనూతలపాడు పోలీసు స్టేషను సమీపంలో తనిఖీలు చేస్తుండగా వీరిని గుర్తించినట్లు తెలిపారు. వీరిని చట్టుముట్టే ప్రయత్నం చేయగా, కొందరు తప్పించుకున్నారని, 31మందిని పట్టుకోగలిగినట్లు చెప్పారు. పట్టుబడిన వారిలో ప్రధాన ముద్దాయి గుద్దేటి రామనాథ రెడ్డి, (37)కాగా ఇతను నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన వ్యక్తి. ఇతనిపై వివిధ పోలీసు స్టేషన్లలో 60కేసులు ఉన్నాయని, 4ఎస్బీడబ్ల్యాకల మోస్ట్ వాంటెడ్ ముద్దాయిగా పేర్కొన్నారు. ఇతనితోపాటు తమిళనాడు ధర్మపురి జిల్లాకు చెందిన మేస్త్రి రాజికుప్పు స్వామి(46)లుగా గుర్తించారు. మిగిలిన వారు తమిళనాడు నుంచి రాజికుప్పుస్వామికి చెందిన కూలీలుగా గుర్తించినట్లు చెప్పారు. వీటిలో దుంగలు విలువ రూ.25లక్షల వరకు ఉండగా, వాహనాలు రూ.20 లక్షలుగా అంచనా వేసినట్లు తెలిపారు. ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి రివార్డులను సిఫారసు

2

ఘరానా దళారి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం కర్ణాటక పోలీసులు దళారి మారుతి కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక బృందాన్ని పంపి దళారి మారుతిని అరెస్టు చేశారు. దళారి ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్న పోలీస్ బృందంలోని ఎస్సై సాయినాథ్ చౌదరి, కానిస్టేబుల్స్ మురళి, మనోహర్ లను అభినందించారు. ఇతరులు ఎవరైనా కాల్ చేసి టీటీడీ డొనేషన్ల కు సంబంధించి మాట్లాడితే నమ్మి మోసపోవద్దని పోలీసులు భక్తులను హెచ్చరించారు. ఇలాంటి దళారీ వృత్తిలో ఉన్న ఎవరైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

కృష్ణానది జలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేయాలి

(మొదటి పేజీ తరువాయి) నాగమ్మ , కే .పరదేశి, వెంకటేష్ ,గణేష్ ,మునేశ్వర్ ,లక్ష్మి ,శోభ, రాణి, జ్యోతి, జయమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రద్దీ ప్రాంతాల్లో పక్కాగా పారిశుద్ధ్య పనులు

(మొదటి పేజీ తరువాయి) దుకాణదారులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ చేపల మార్కెట్లోని దుకాణాలను తనిఖీ చేశారు. నాణ్యమైన చేపలనే వినియోగదారులకు విక్రయించాలన్నారు. చేపలను విక్రయించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేపల మార్కెట్ వద్ద రోజూ శుభ్రం చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

31మంది స్మగ్లర్లు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి) చేసినట్లు చెప్పారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించి కేసు నమోదు చేయగా, సీఐ జీ. శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ ఆర్ఐఎస్ లు, ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో మెరిసిన 'వెన్నెల'

- ఆల్ ఇండియా ఛాంపియన్ షిప్ పోటీల్లో విశేష ప్రతిభ
- ఫైట్‌లో స్వర్ణం, కటాలో వెండి పతకాలు కైవశం
- ప్రత్యేకంగా అభినందించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో తిరుపతి గ్రామీణ మండలంకు చెందిన చిన్నారి వెన్నెల తన ప్రతిభతో మెరిసింది. కరాటేలో నిర్వహించిన ఫైట్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించగా కటాలో వెండి పతకాన్ని సొంతం చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తిరుపతి గ్రామీణ మండలం కుంట్రపాకం గ్రామానికి చెందిన హరిబాబు, కవితల కుమార్తె వెన్నెల తిరుపతి నగరంలోని రత్నం గ్లోబల్ స్కూల్ లో 8వ తరగతి చదువుతోంది. కరాటేపై ఆసక్తి చూపడంతో తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చి తిరుపతిలో కరాటే మాస్టర్ గా శిక్షణ కేంద్రం నడుపుతున్న సింహాచలం వద్ద శిక్షణ ఇప్పించారు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో వెన్నెలకు అవకాశం కల్పించారు. తన కోచ్ సూచనల మేరకు వెన్నెల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజేతగా స్వర్ణం,వెండి పతకాలను సాధించుకుంది.దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల నుంచి 1250మంది పోటీలో పాల్గొనగా అండర్ 13 బాలికల విభాగంలో వెన్నెల తన ప్రతిభను చాటుకున్నారు.వచ్చే ఏడాది జనవరి మాసంలో బంగ్లాదేశ్ వేదికగా జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు వెన్నెల ఎంపికవడంతో ఆమెకు తన కోచ్ సింహాచలం మరింత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.అతి త్వరలో ఏసియా కరాటే పోటీల్లో పాల్గొని,ఆ తర్వాత ఇండియా తరపున ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు వెన్నెల స్పష్టం చేశారు.

'వెన్నెల' కు తుడా ఛైర్మన్ అభినందనలు...: కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరచి స్వర్ణ, వెండి పతకాలు సొంతం చేసుకున్న చిన్నారి వెన్నెలను సోమవారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కుంట్రపాకం నుంచి జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాజరై విజేతగా నిలవడం నిజంగా అభినందనీయమని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.అందుకోసం తన వంతు సాయంగా ఏది కావాలన్నా అందిస్తానని ఆ చిన్నారికి హామీ ఇచ్చారు.

శరీరంపై పెట్రోల్ పోసుకొని కాలుతూ పోలీస్ స్టేషన్‌కి పరుగులెత్తిన యువకుడు

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరిలో ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన తిరుపతి జిల్లాలో కలకలం సృష్టించింది. విజయవాడకు చెందిన మణికంఠ తమిళ నాడు రాష్ట్రం తిరుత్తణికి చెందిన దుర్గ ని పెళ్లి చేసుకున్నాడు. 8ఏళ్ల కుమార్తె, 6ఏళ్ల అభయ్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. విజయవాడ నుంచి బ్రతుకు తెరువు కోసం హైదరాబాద్ లో స్థిరపడ్డారు. మూడు నెలల క్రితం భర్తతో విభేదించిన దుర్గా తిరుపతికి చేరుకుంది. భాకరా పేటకు చెందిన సోను అలియాస్ బాషా తో పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరు కలిసి చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే పగడాల శ్రీనివాసులు సహకారంతో భాకరా పేటలో మకాం పెట్టారు. విషయం తెలుసుకున్న భర్త మణికంఠ చంద్రగిరి చేరుకుని కానిస్టేబుల్ శ్రీనువాసులును నిలదీశాడు. భార్యను వదిలేసి వెళ్లిపోవాలని లేకుంటే దొంగతనం కేసు పెట్టి లోపలేస్తానని కానిస్టేబుల్ శ్రీనివాసులు బెదిరించాడు. దీంతో మనస్తాపం చెందిన మణికంఠ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ నుంచి 5లీటర్ల పెట్రోల్ తీసుకొని ఒంటిపై పోసుకుని నిప్పు అంటిం చుకు న్నాడు. మంటలతో అలాగే స్టేషన్ లోకి వెళ్లి ఆర్తనాదాలు చేశాడు. ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో అందుబాటులో ఉండిన పట్టలు అట్టలుతో పాత్రికేయులు, పోలీ సులు, స్థానికులు సాహసోపేతంగా మంటలను ఆర్పారు. నా భార్య ను నాతో పంపాలని కోరగా దుర్గా నీ దగ్గర కు రాదు పోరా, ఇక్కడ ఉంటే దొంగతనం కేసు నమోదు చేసి బొక్కలో వేపిస్తానని కానిస్టే బుల్ శ్రీనివాసులు బెదిరించడంతో అవమానం భరించలేక చనిపోయేందుకు సిద్ధపడినట్లు మణికంఠ తెలిపారు. అందుబాటులో 108 అంబులెన్స్ లేకపోవడంతో పశు వైద్య సంచార వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మణికంఠ పరిస్థితి ఆందోళనకరంగా ఉంటున్నట్లు తెలిసింది. ఎస్ఐ హిమబిందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామాన్య భక్తునిలా ఈవో దర్శనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ నూతన కార్యనిర్వ హణాధికారిగా బాధ్యతలు చేపట్టిన కేవీఎస్ రామారావు సోమవారం సామాన్య భక్తునిలా దర్శనం చేసుకున్నారు. సాధారణ భక్తులు వెళ్లే క్యూ లైనులో ఆయన వెళ్లారు. ఈ క్యూలైన్లలో ఉన్న సమస్యల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. స్వామి అమ్మ వార్ల దర్శనం విషయంలో సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా రామారావు తెలిపారు.

కోకా కోలా పరిశ్రమకు 'గంగ' నీరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలో గల కోకా కోలా పరిశ్రమకు తెలుగుగంగ నీరు ఇవ్వనున్నారు. తెలుగుగంగ నీటి కోసం కోకా కోలా పరిశ్రమ వారు ప్రభుత్వానికి ఇప్పటికే రూ.60లక్షల వరకు చెల్లించినట్లు తెలిసింది. తెలుగుగంగ నీటిని శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం రిజర్వాయరు నుంచి కోకా కోలా పరిశ్రమకు పంపేందుకు పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. సుమారు రూ.80లక్షల వ్యయంతో పైపు లైను పనులు చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే వచ్చే ఏడాది నుంచి కోకా కోలా పరిశ్రమకు తెలుగుగంగ నీరు సరఫరా చేయను న్నారు. ఏడాది 0.2టీఎంసీల నీటిని పరిశ్రమకు కేటాయిం చను న్నారు. వాస్తవానికి ఈ ఏడాది నుంచే కోకా కోలా పరిశ్రమకు తెలుగు గంగ నీరు ఇవ్వాలని అధికారులు మొదట భావించారు. అయితే వర్షాభావంతో కండలేరు జలాశయంలో నీటి మట్టం తగ్గ డంతో వచ్చే ఏడాది నుంచి 'గంగ' నీరు ఇవ్వాలని నిర్ణయించారు.

ప్రేమ జంట ఆత్మహత్య

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణం గాంధీనగర్ సమీ పంలో రైలు కిందపడి యువతి, యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతులు పశ్చి మగోదావరి జిల్లాకు చెందిన రాకేష్ (20), గుంటూరుకు చెందిన పావనిగా రైల్వే పోలీసులు గుర్తించారు. ఇద్దరు కలిసి ఒకే చోట బలవన్మరణానికి పాల్పడినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని ఆత్మ హత్య కు గల కారణాలపై రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-కోట: మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వాకాడు జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ పేర్కొ న్నారు.పూర్వం తాను విద్యను అభ్యసించిన కోట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల నందు అలాగే బీసీ గురుకులం, విద్యానగర్ లోని బాలికల గురుకులంలో సోమవారం తన సొంత నిధులతో 200 టెంకాయ మామిడి చెట్లను పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి నాటారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిన్నతనంలో గురుకుల పాఠశాలలో చదువుకు న్నానని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆశయాలతో గురుకులాలలో స్వచ్ఛ మైన వాతావరణంలో విద్యార్థులు చదువుకో వాలనే ఉద్దేశంతో ప్రతి గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా తాను చదువుకున్న పాఠ శాలకు దశలవారీగా తన వంతు సాయం అందజేస్తానని తెలిపారు.గతంలో కూడా ఇక్కడ పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోట జడ్పిటిసి దాం రి కోటయ్య, ఉపాధ్యా యులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నా స్థలం నాకు ఇప్పించండి

కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన గంగులమ్మ

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం చిన్నరామాపురం గ్రామంలో సర్వేనెంబర్ 16లో ప్రభుత్వం తనకు కేటాయించిన రెండు సెంట్ల ఇంటి స్థలంలో మా గ్రామానికి చెందిన మునికృష్ణయ్య ఒక సెంటు ఖాళీ స్థలాన్ని దౌర్జన్యంగా కబ్జా చేశారని నా స్థలం నాకు ఇప్పించాలని గంగులమ్మ సోమవారం కలెక్టర్ కు స్పందనలో తన భర్త నాగులుతో కలిసి ఫిర్యాదు చేసింది. చిన్న రామ పురం గ్రామం లోని సర్వే నెంబర్ 16 లో గతంలో గంగులమ్మకు ప్రభుత్వం రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని మంజూరు చేసి ఉంది. ఇందులో ఒక సెంటు భూమిని తమ గ్రామానికి చెందిన ఎం.ముని కృష్ణయ్య దౌర్యంగా కబ్జా చేయగా తహసిల్దార్ కు ఈ విషయంగా అనేక పర్యాయాలు వినతి పత్రాలు ద్వారా మొరపెట్టుకున్నప్పటికీ న్యాయం జరగలేదని దీంతో తాను సోమవారం స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. ఇకనైనా తనకు న్యాయం జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది.

సమాజ సేవే మా లక్ష్యం

- డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజ సేవే తమ లక్ష్యమని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు, దివంగత నేత పోతుగుంట గురవయ్యనాయుడు తన యులు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు చెప్పారు. చిత్తూరు మాజీ శాసనసభ్యులు డీకే సత్యప్రభ మూడవ వర్ధంతిని పురస్కరిం చుకుని ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీ క్లబ్ లో బెంగళూరుకు చెందిన వైదేహి ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చైతన్య సేవా సంస్థ, రోటరీక్లబ్ సం యు క్తంగా ఈ వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ పోతు గుంట రాజేష్ నాయుడు మాట్లాడు తూ... తాను విదేశాల్లో ఉన్నత చదువులు చదివాన న్నారు. తన తండ్రి పోతుగుంట గురవయ్య నాయుడు తన జీవి తం మొత్తం ప్రజా సేవకే అంకితం చేశార న్నారు. తమను కూడా పేదల సేవకే అంకితం కావాలని చెప్పే వారన్నారు. పేదలకు సేవ చేయాలనే ఆశయంతోనే తనను వైద్య విద్య చదివించారన్నారు. వాస్తవానికి మొదట్లోతనకు వైద్య విద్య పట్ల మక్కువ లేదని...అయితే తన తండ్రి ఆశయ సాధన కోసం వైద్య విద్య చదివానని చెప్పారు. వైద్య విద్య పూర్తి చేసిన తరువాత పేదల సేవ చేయాలని తన తండ్రి గురవయ్యనాయుడు చెప్పా రని.... అందుకే ఆయన ఆశయ సాధన కోసం ప్రజా జీవి తంలోకి వచ్చానని డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు చెప్పారు. ఇకపై శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. తన తండ్రి హయాంలో శ్రీకాళహస్తీ శ్వర ఆలయం ఎంతో అభివృద్ధి చేశారని శ్రీకాళహస్తి వాసులు అందరూ చెబు తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన బాటలో తాను కూడా నడుస్తానన్నారు. ఇకపై ప్రతి నెలా చైతన్య ట్రస్టు ఆధ్వ ర్యంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో ప్రతి నెలా ఉచిత వైద్య శిబి రాలు నిర్వహి స్తామన్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది క్యాన్సర్, గుండె, కీళు ్లు, నరాలు, మెదడు సంబంధిత వ్యాధులతో బాధపడు తున్నార న్నారు. ఇలాంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు బెంగళూరులోని వైదేహి ఆస్పత్రి సహకారంతో వీరికి వైద్య సేవలు అందిస్తా మన్నారు.

నకిలీ గాయత్రి జూనియర్ కాలేజ్ (భూపాల్)

గుర్తింపును రద్దుచేయాలి

విశాలాంధ్ర -తిరుపతి: గిరిజన నవసమాజ్ మరియు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తు న్న గాయత్రి కాలేజ్ గుర్తింపును రద్దు చేయా లని జిల్లా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగి ంది . ఈ సంద ర్భంగా గిరిజన నవ సమాజ రాష్ట్ర అధ్యక్షులు పాలిత్య శివశంకర నాయక్ గారు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జెన్నే మల్లికార్జున గారు మాట్లాడుతూ॥ గాయత్రి పేరుతో (భూపాల్) జూనియర్ కళాశాల అనేక అక్రమా లకు పాల్పడు తుంది విద్యార్థులు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ మొత్తం ఫీజులు విద్యార్థులు చెల్లించిన మార్క్స్ కాపీలు అనీ ఒక్కొ క్క విద్యార్థి దగ్గర 5వేల నుండి పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారు, అదేవిధంగా విద్యార్థులను వారి వ్యక్తి గత పనులకు ఉపయోగించుకుంటున్నారు, సరైన కాలంలో ఫీజులు చెల్లించని విద్యార్థులను క్లాస్ రూమ్ లో అసభ్య పద జాలంతో వారిని ని వేధిస్తున్నారు, బాలికలకు బాలురకు వేరు వేరు క్యాం పస్ అని అడ్మిషన్లు తీసుకొని వారిని ఒకే బిల్డింగ్ లో తరగతులు చెప్పు న్నారు, హాస్టల్ విద్యార్థులకు సరైన భోజన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం లేదు, అనుభవం లేని, అర్హత లేని లేని వ్యక్తులు భోదన లు చేస్తున్నారు, ఈ కళాశాల యాజ మా న్యం ఆగడాలు, విద్యా ర్థులు తల్లి దండ్రులు, విద్యార్థి నాయకులు ఎన్నో సార్లు మార్పు కోమన్న వీరు అలాగే వ్యవహరిస్తున్నారు, కళాశాల యాజమాన్యం తీరుని ఆర్. ఐ ఒద్దృష్టికి తీసుకెళ్లిన వారు తీరు మారలేదు . గాయత్రి కళా శాల గుర్తింపు రద్దు చేసే అంతవరకు దశలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు ఎల్లార్తి చంద్రశేఖర్ ,గిరిజన విద్యార్థి నాయకులు సుందర్ నాయక్ పాల్గొన్నారు .

ప్రభుత్వ తీరుకు చెంప పెట్టు

మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : అక్రమ కేసులు పెట్టి మాజీ సీఎంను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన అహంకార వైసీపీ ప్రభుత్వానికి బెయిల్ మంజూరు చెంపపెట్టు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కు మార్అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో చరవాణిలో మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని ఈ ప్రభుత్వం కేసుపెట్టి చంద్ర బాబు నాయుడుని రిమాండ్‌కి పంపిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో ఎటువంటి అవినీతి జరగలేదని చెపుతున్న కేవలం మా నాయకునికి వస్తున్న ఆదరణ చూసి ప్రభుత్వం ఇలా కక్ష పూరితంగా కేసు పెట్టిందన్నారు. హై కోర్టు మా నాయకుడికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిందన్నారు. అక్రమ కేసు పెట్టిన ఈ ప్రభుత్వానికి ఇదొక చెంప పెట్టు అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం బుద్ది తెచ్చుకుని ఇటువంటి రాజకీయ కక్షలు మాను కోవాలన్నారు. ఈ నెల 29 నుండి ప్రజాక్షేత్రంలోకి, యువ నాయకుడు 24 నుండి పాద యాత్రతో ప్రజలలోకి వస్తున్నారన్నారు.టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించి సుపరిపాలన అందించాలని కోరుకుంటున్నామన్నారు.

యుద్ధభూమిలో సైనికుడు రక్తానికి రాజకీయాల్లో నాయకులు కేసులకు భయపడకూడదు.

అక్రమ కేసులకు భయపడం

----- టిడిపి జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో పసుపులేటి -----

విశాలాంధ్ర - చంద్రగిరి: యుద్ధ భూముల సైనికుడు రక్తానికి రాజకీయాల్లో నాయకులు కేసులకు భయపడకూడదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పేర్కొ న్నా రు. చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం సోమవారం టీడీపీ ఇన్చార్జ్ పులివర్తి నాని, జనసేన నేత పసుపు లేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి దేవర మనో హర్ మాట్లాడారు. రెండు పార్టీల కలయిక కొండంత బలాన్ని ఇచ్చింది. 2024లో చెవిరెడ్డి కి రాజకీయ సన్యాసం చేయి స్తాను. 5సం ఒక లెక్క... పోలింగ్ రోజు మరో లెక్క .. ఆ రోజు చాలా ముఖ్యం.పులివర్తి వినీ ల్, సుధమ్మలు అండగా ఉన్నారు. ఏ పార్టీ అయినా కష్టాల్లో ఉన్న పుడు అవకాశాన్ని అంది పుచ్చుకునే వాళ్లు ఉంటారు. కానీ పవన్ కళ్యాణ్ ఒక్కరే చంద్రబాబు కు మద్దతుగా నిలిచారు. పార్టీ మేనిఫెస్టో లోని సూపర్ 6ని బలంగా తీసుకెళ్లాలి. రేపటి నుంచి నానికి సపోర్ట్ గా ఉం టాం. చిత్తూరు పోటీ చేస్తే సులువుగా గెలిచే వాడు .. అలా కాకుండా కిక్కు ఉన్న చోటే గెలి స్తేనే మజా వస్తుందని చంద్రగిరిలో పోటీ చేశారు. చెవిరెడ్డి అవినీతి బాగో తం మూడు పేజీల పుస్తకం రాశాను. అందరికీ పంచుతాను. అభివృద్ధి నెపంతో అవినీతి కి పాల్పడుతున్న చెవిరెడ్డి ని ఓడించాలి. హలో చంద్రగిరి బైబై చెవిరెడ్డి.. వెల్ కమ్ నాని.. నినా దంతో పనిచేస్తాం. ఉమ్మడి పోరాటం చేసి చెవిరెడ్డిని రాజకీయ సన్యాసం చేయిస్తామ న్నారు.పులివర్తి నాని మాట్లాడుతూ ఏరోజు అయితే చంద్రబాబు ను అరెస్ట్ చేశారో.. సొంత కుటుంబ సభ్యుడిలా రోడ్డు పైకి వచ్చి పవన్ కళ్యాణ్ స్పందించారు. మాకు మార్గదర్శి చంద్ర బాబు. ఆయన జైల్లో ఉన్నప్పుడు ఫోటోలు తీసి సంబర పడ్డారు చంద్రగిరి కమల్ హాసన్ చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి... సోషియల్ మీడియాలో పోస్ట్ లకు కేసులు పెడుతారు..పాకాలలో రౌడీ షీటర్స్ తెరుస్తారు. చంద్రగిరిలో టీడీపీ నాయకులపై దాడులు చేయిస్తూ కులాలు, మతాలు మధ్య గొడవలు పెడుతున్నారు.వాచ్ లు వద్దు ఉద్యోగాలు ముద్దు అని నిరసన తెలిపితే కేసులు పెట్టారు. ఎలక్షన్స్ రోజులను బూత్ ఏజెంట్లు లేకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. బుద్ధ బెదిరింపులకు ఎవరు భయపడరు.. దమ్ము, ధైర్యం ఉంటే నాపై.. నా కుటుంబం పై కేసులు పెట్టండి. పోలీసులకు కూడా చెపుతున్నాను జాగ్రత్త పడండి. 2019లో కులాలు మధ్య చిచ్చు పెట్టి గెలిచారు. ప్రజలందరం అన్నదమ్ముల కలిసి ఉన్నాం.చంద్రగిరిలో శాంతిభద్రతలు కాపా డుకోవాలి. 2019లో ఎమ్మెల్యే అభ్యర్థి గా 40 కోట్లు పెట్టి అభివృద్ధి చేశా... మీరేమి చేశారో చెప్పాలి.. తుడాలో ఎన్ని కోట్లు దోచారో చెప్పాలి.. తుమ్మలగుంట క్రికెట్ మైదానం ఎవరిది...? . అవినీతి పై పుస్తకం కాకుండా వీడియోలు కూడా విడుదల చేస్తా... చంద్రబాబు ను సిఎం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నాం. ఎమ్మెల్యే చెవిరెడ్డి 4 నుంచి 5 వేల కోట్లు సంపాదిం చా డు. త్వరలో ఆధారాలతో బయట పెడతా.. కలిసి వెళుతాం.. ఏం సమస్య వచ్చినా మాటాడు టానన్నారు.పసుపు లేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇరు పార్టీల నాయ కులు కలిశారు సం తోషంగా ఉంది. చంద్రబాబు అనుభవంతో ఉమ్మడి రాష్ట్రం అభివృద్ధి వైపు నడిచింది. అమెరికా అధ్యక్షుడిని కూడా రాష్ట్రానికి రప్పించారు. ఇంకో వైపు పవన్ కళ్యాణ్ 20 సం' ఉద్దానం సమస్యను పరిష్కరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని మాట్లాడిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్.. రాక్షసుడు అవతరించినపుడు భగవంతుడు పుట్టుకువస్తాడు. ధన మే మూలం అని ఆలోచించే వ్యక్తి జగన్.. దౌర్జన్యం, ధనం , దొంగ ఓట్లు మూడు అంశాలతో వైసీపీ పార్టీ వస్తు ంది. చంద్రబాబు, పవన్ వైపు జనం ఉన్నారు. ఎదగాలంటే ఒదగాలనడానికి నిదర్శనం పులి వర్తి నాని అన్నారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సమావేశం అనంతరం బస్టాండ్ కూడలిలో బాబు బెయిల్ పై బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

4.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : వైసిపి ప్రభుత్వంలో 4.5 లక్షల ఉద్యో గాలు భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అన్నారు. ఆదివారం గూ డూరు ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 35 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, నిరు ద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 4.5 లక్షల ఉద్యో గాలు ఇచ్చా మ న్నారు. యువత నైపు ణ్యాలకు తగిన విధంగా అవకా శాలు వస్తా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌శ్యా మ్‌మోహన్, ఎంప్లాయిమెంట్ అధికారి రమణ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు,నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, నరసయ్య, మురళి, సుభహాన్, రుద్ర రాజు,పలుకంపెనీలప్రతినిదులు,విద్యార్థులుపాల్గొన్నారు.

చంద్రబాబు కోసం తల నీలాలు సమర్పణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుకు నైపుణ్యాభివృద్ధి కేసుకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ శ్రీకాళహస్తి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులురెడ్డి శ్రీకాళహస్తీశ్వరస్వామికి తల నీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు కోసమే చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందారన్నారు. చంద్రబాబును అక్రమంగా 52 రోజుల పాటు జైలులో నిర్బంధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నేతలు తమ గళాన్ని వినిపిస్తుంటే అక్రమ కేసులు బనాయించి 307, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతుండటం బాధాకరమన్నారు. వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని తప్పుడు కేసులు బనాయిస్తూ ప్రజల తరఫున వాణి వినిపిస్తున్నటువంటి నాయకులను కార్యక ర్తలను అణగదొక్కే రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల్లో తెలుగు దేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలా చేస్తున్నా రన్నారు. ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు వాకచర్ల గుర్రప్ప శెట్టి, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, యశ్వంత్, మణికంఠ, వివేక్,రాజేష్, రూకేష్,ఎస్‌కె షఫీ, రాంబత్తెయ్య, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి కుమార్ యాదవ్ మృతి బాధాకరం

--- నివాళులు అర్పించిన టీడీపీ యువ నాయకుడు పులివర్తి వినీల్ ---

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్స్‌లో ఇండియా ఓటమిని జీర్ణించుకోలేని క్రికెట్ అభిమాని జ్యోతి కుమార్ యాదవ్ మృతి చెందడం పట్ల టీడీపీ యువ నాయకుడు పులివర్తి వినీల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సోమవారం తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన జ్యోతి కుమార్ యాదవ్ నివాసం వద్దకు చేరుకున్న పులివర్తి వినీల్ జ్యోతి కుమార్ పార్థివ దేహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముని శేఖర్, చంద్రశేఖర్ , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్ వాడీల న్యాయ పరమైన సమ స్యలు పరిష్కరించాలంటూ శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యా లయం ఎదుట సోమవారం సిఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సం ఘం నేత గంధం మణి మాట్లా డుతూ... అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామంటూ శాసనమండలిలో ఆ శాఖా మంత్రి హామీ ఇచ్చి నాలుగేళ్లు గడిచిపోతున్న కార్యరూపం దాల్చలేదన్నారు. తెలం గాణా కన్నా అదనంగా వేత నాలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీని అమలు చేయలేదన్నారు. మినీ సెంటర్లన్నింటిని మెయిన్ సెంట ర్లుగా మార్చాలనీ, అంత వరకు మెయిన్ టీచర్లకు సమానంగా వేతనం ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని... రిటైర్మెంట్ బెనిఫిట్ ను రూ. 5 లక్షలకు పెంచాలని... ఆఖరి వేతనంలో 50 శాతం పెన్ష న్ ఇవ్వాలన్నారు. అంగన్వాడిల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగు తామని హెచ్చరిం చారు. అనంతరం ఐసీడీఎస్ సీనియర్ అసిసె ్టంటు రామకృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్ర మంలోశేవతి,పుష్ప,మునిలక్ష్మీ,రాధ,శారద తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 7వ వార్డు అశోక్‌నగర్‌లో సోమ వారం గుర్రం చంద్రమోహన్ మృతి చెం దా రు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అలాగే మూడువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వార్డు అధ్యక్షులు తూపిలి శ్రీనివాసులు, కార్యదర్శి బండి సాయి కృష్ణ చేతులమీదుగా అందించారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ.

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎం.ఈ.ఓ భాస్కర బాబు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు అని ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని దేశ అభి వృద్ధిలో భాగమవ్వాలని కోరారు. ప్రిన్సిపాల్ జమీల్ భాషా మాట్లా డుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాదు అన్ని పోటీలలో పాల్గొని తమ ప్రతిభతో విజయం సాధించాలని గొప్ప నిర్దేశంలో లక్ష్యసాధన ముందుండాలని కోరారు.

ఘనంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని సోమవారం ఉదయం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పుత్తూరు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ శంకర్రావు కౌన్సిలర్ ఏకం పురం మండల విద్యాశాఖ అధికారులు తిరుమల్ రాజు గ్రంథాలయం వార్షికోత్సవంలో స్కూల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన 50 మంది విజేతలు క బహుమతులు ప్రధానంగా చేయడం జరిగింది మాట్లాడుతూ గ్రంథాలయంలో విజ్ఞాన భాండాగారాలని పుస్తక పాఠం ద్వారా విద్యార్థులకు తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు అలాగే మండల విద్యాశాఖ అధికారి తిరుమల్ రాజు మాట్లాడుతూ పుస్తకం పాఠం ద్వారా ఉన్నత స్థాయికి తెలివితేటలు పెంపొందించవచ్చు విద్యార్థులకు పిలుపునిచ్చారు పుత్తూరు గ్రంథాలయం అధికారి కె మీనా కు మారి మాట్లాడుతూ చిన్నతనం నుండి గ్రంథాలయం ప్రతిరోజు రావడానికి అలవాటు చేసుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటకు మార్చుకోవాలని ఆమె పేర్కొన్నారు అలాగే ఈరోజు వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు చైర్మన్ హరి మండల విద్యాశాఖ అధికారి వారు చేతుల మీదుగా బహుమతి విద్యార్థులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు నాగరత్నం భారతి శిరీష సునీత దేవి మరియు విద్యార్థులు సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

నగరిలో తెదేపా సంబరాలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం నగరి పట్టణంలో టవర్ క్లాక్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమంగా పెట్టిన కేసులో తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి హైకోర్టులో రెగ్యులర్ బెయిల్ మంజూరైన సందర్భంగా న్యాయం గెలిచింది-నిజం గెలిచింది అనే నినాదంతో హర్షం వ్యక్తం చేస్తు టపాకాయలు పెల్చి స్వీట్లు ప్రజలకు పంచుతూ సంబరాలు చేసుకుంటున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి ఖాదర్ బాష్ దేశముగుడి మాజీ చైర్మన్ కృష్ణా రెడ్డి, టిఎన్టీయుసి అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు జిల్లా కార్యదర్శి రొక్కం బాలాజి మాజీ ప్రధాన కార్యదర్శి గుణశేఖర్ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి అల్లిముత్తు, బిసి సెల్ అధ్యక్షులు ఎల్.టి.యస్.రాజ బిసి సాధికార సమితి సభ్యులు యస్.యస్.కుమార్తి ఎన్టీయుసి నియోజకవర్గ అధ్యక్షుడు మానిక్యవాసన్, ఎసి సెల్ కార్యదర్శి కన్నయ్య, అన్సారీ, అశోక్ కుమార్ రజనీకాంత్ డిల్లీ, సలీం శ్రీదర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

న్యాయమే గెలిచింది

విశాలాంధ్ర-కోట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో న్యాయమే గెలిచిందని గూడూరు మాజీ శాసనసభ్యుడు పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు.కోట మండలం గూడలి పంచాయతీలో టిడిపి మండల ఉపాధ్యక్షులు పల్లెమల్లు వెంకటకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబునాయుడుపై కక్షపూరితంగా వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించారన్నారు.అనంతరం ఇంటింటికి తిరిగి కర పత్రాలను అందించి ప్రచారం చేసారు. ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస,కక్ష పూరిత పాలనను వివరించి,రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి, సంక్షేమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,తూపిలిరాధాకృష్ణ రెడ్డి,పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు జలీల్ అహ్మద్, పార్లమెంట్ సభ్యులు తీగల సురేష్, షంసుద్దీన్,వెంకన్నపాలెం సర్పంచ్ కోకొల్లు మధుయాదవ్ మండలం మైనారిటీ అధ్యక్షులు మస్తాన్ బాషా,నాయబ్ రసూల్,నాయకులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల ప్రార్థనలు ఫలించాయి -టీడీపీ నేత షాకీర్ అలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విషయంలో ప్రజల ప్రార్థనలు ఫలించాయని ఆ పార్టీ ముస్లింమైనార్టీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ విషయంలో చంద్రబాబు నాయుడు ఎక్కడా అవినీతికి పాల్పడక పోయినా... వైసీపీ సర్కారు కక్ష సాధింపుతో ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిన్నారు. ఏ తప్పు చేయక పోయినా చంద్ర బాబును 52 రోజుల పాటు రాజమండ్రి కేంద్ర కారాగారంలో నిర్బంధించారన్నారు. నేడు నిజం గ్రహించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వారు చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిజాయితీగా రాజకీయాలు చేసే చంద్రబాబుకు ప్రజలు అండగా నిలవాలని షాకీర్ అలీ కోరుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలన వివరించాలి
వెందోటి కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం కోటంబెడు గ్రామం లో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ సీఎం జగనే ఎందుకు కావాలంటే సదస్సు నిర్వహించారు .జగన్ వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నాడు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న నేపథ్యంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్దిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించాలని ఆయన అన్నారు . కోటంబేడు సచివాలయం పరిధిలో ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మవడి, విద్యాదీవెన, వసతి దీవెన,వైఎస్సార్ ఆసరా, చేదోడు, వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు, తదితర 33 కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ద్వారా సుమారు రూ.14,00,000లబ్ధి చేకూరడం జరిగిందన్నారు . అర్హులైనప్రతి ఇంటికీ సంక్షేమ లబ్దిని చేకూర్చినందునే వైనాట్ 175 అంటున్నామన్నారు. జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలు చూడకుండా ప్రతి ఒక్కరికి వాలంటీర్ ల ద్వారా లబ్ది చేకూర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.2024 లో వెంకటగిరి లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని .ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు ,వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి , ఎంపీడీఓ ప్రమీల రాణి,తదితరులు ఉన్నారు.

శ్రీకాళహస్తిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబు నాయుడుకు నైపుణ్యాభివృద్ధి కేసులో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వారు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో సోమవారం శ్రీకాళహస్తిలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడామన్నారు. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలని వారు హితవు పలికారు. జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి నియంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చక్రాల ఉష, ఎస్సీవీ దిలీప్, నారాయణ యాదవ్, ప్రసాద్ నాయుడు, ప్రకాశ్ నాయుడు, భాస్కర గౌడ్, ఆర్ముగం, ఎంఎస్ రెడ్డి, వెంకటేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పానుగోటి రాజేష్ కుమార్‌కి డాక్టరేట్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షల నియంత్రణ అధికారిగా పని చేస్తున్న పానుగోటి రాజేష్ కుమార్ కి కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. రాజేష్ కుమార్ తిరుపతిలోని సాంస్కృతిక విశ్వవిద్యాలయం లో గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ వి రమేష్ బాబు పర్యవేక్షణలో ఎ స్టడీ ఆఫ్ సం పెరిస్టాల్టిక్ ఫ్లోస్ త్రూ చానల్స్ విత్ ప్రియాంబుల్ వాల్స్‌లో డాక్టరేట్ ప్రధానం చేశారు. రాజేష్ కుమార్ కు డాక్టరేట్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరీక్షల విభాగం సిబ్బంది డాక్టరేట్ అందుకున్న రాజేష్ కుమార్ ను అభినందించారు.

చంద్రబాబు కోసం పూజలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వారు సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ బీసీ విభాగం నేతలు తొట్టంబేడులోని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఏపీలో రాజ్యాంగ బద్ధంగా రూపొందించిన చట్టాలను చుట్ట చుట్టి మూలన పడేసి... అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చే శారన్నారు. జగన్మోహన్ రెడ్డి తీరు మార్చడానికి చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరాటంలో ప్రజలంతా చేయి చేయి కలిపి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, వీరయ్య, పద్మజ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో అధ్వానంగా మారిన డ్రైనేజీ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :పుత్తూరు గేటు పుత్తూరు పుత్తూరు మున్సిపాలిటీ పాత తిరుపతి రోడ్డు నందు ఉన్నటువంటి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి అదేవిధంగా డ్రైనేజీ కాలువలు నిండి రోడ్డమీదికి ప్రవహించడం,మనం అందరమూ ఆలోచించాల్సిన విషయం. ఇదే రోడ్లమీద మంత్రి ఆర్కే రోజా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు కాని దుస్థితిలో ఉన్న రోడ్లను,డ్రైనేజీ కాలువలు గురించి పట్టించుకోలేదు.మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు తీసుకొని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుకుంటున్నారు. రోడ్లు డ్రైనేజీ కాలవలు నుంచి పట్టించుకోని ప్రభుత్వాన్ని మనందరం కలిసి ప్రశ్నించాలని మనవి చేసుకుంటున్నాను. టీడీపీ పుత్తూరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ ఆయన డిమాండ్ చేశారు.

ముక్కంటి ఆలయ ఈవోకు సన్మానం

(ఫోటో 37)

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్య నిర్వ హణాధికారిగా బాధ్యతలు చేపట్టిన కేఎస్ రామారావును సోమవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు రమేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ పీఎంవీ నారాయణరెడ్డి, రెవిన్యూ ఇన్స్ పెక్టర్లు పి. రవికాంత్, బి. బాలచంద్ర పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచాలి ధర్నా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని సిఐటియు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లకు కనీస వేతనం పెంచాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా అంగన్వాడి వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం వేతనాల కన్నా వెయ్యి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు మాట తప్పును మడవ తిప్పును జగన్మోహన్ రెడ్డి హామిని తుంగలో తొక్కారని విమర్శించారు. అంగన్వాడి వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పును ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, అదేవిధంగా వారికి టి ఎ డి ఎ బిల్లులు 2017 నుంచి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పేస్ యాప్ ను రద్దు చేయాలని, పై సమస్యలు పరిష్కారంకై ఈనెల 20 తేది నుంచి దశలవారి పోరాటాలు చేసి డిసెంబర్ నెల 8వ తేదీన నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నారని తెలియజేశారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించే అంగన్వాడి వరకు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు విజయ కుమారి ముని కుమారి మోహన్ లక్ష్మి, అన్నపూర్ణ, అంబిక ధనమ్మ, జయంతి రాధా పద్మజ నాగమణి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- సత్యవేడు: సుళ్లూరుపేటలో నవంబర్ 21వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జన సమీకరణ పై ఆయన వైయస్ఆర్సీపీ నాయకులతో సమీక్షించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల్ చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సులూరుపేటలో జరగనున్న సీఎం సభ విజయవంతానికి జనసమీకరణపై నాయకులు దృష్టి సారించాలన్నారు.ప్రతి పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో సభకు ప్రజలను తీసుకెళ్లే బాధ్య తను స్థానిక నాయకులు తీసుకోవా లన్నారు.ఇందుకుగాను మండలంలో 20 బస్సులను సిద్ధంగా ఉంచడం జరిగింది అన్నారు.ఇందులో భాగంగా సత్యవేడు పట్టణానికి 7 బస్సులను కేటాయించినట్టు ఆయన పేర్కొన్నారు.వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ జన సమీకరణ విషయంలో నాయకులందరూ సమిష్టిగా ముందుకు వెళ్ళాల్సిన అవ సరం ఉందన్నారు. సత్యవేడు మండలం నుంచి భారీ స్థాయిలో జనాన్ని తరలించడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలన్నారు.ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపిటిసి సరవన,సర్పంచులు రవిరెడ్డి గోవిందస్వామి ,రూబెన్ ,శేఖర్,జయ, వైఎస్ఆర్సిపి నాయకులు,గురుప్రసాద్, గోవిందస్వామి,వెంకటేశులు,శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీబాబుయాదవ్,పునీత్ కుమార్,శ్రీధర్ రెడ్డి,రాబిన్,కమల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శాశ్వత బెయిలు.. నాయకుల హర్షం

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి యాభై రెండు రోజుల పాటు జైలులో పెట్టిన విషయం తెలిసిందే. కాగా సోమవారం ఆయనకు న్యాయ స్థానం శాశ్వత బెయిలు మంజూరు చేయడంతో మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు మండల కేంద్రంలోని ఆటో సర్కిల్ వద్ద భారీ ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం న్యాయమే గెలిచిందని తప్పు చేయని బాబు ను అక్రమంగా అరెస్టు చేసిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునని రానున్న శాసనసభ ఎన్నికల్లో ఎన్నికల్లో కుప్పం లో బాబు మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు కార్యక్రమంలో టీపీ రవి, పత్ర నారాయణాచారి, నియాజ్ అహ్మద్ , చిన్నికృష్ణ, విజయ్ కుమార్ రెడ్డి, మహ్మద్ రఫీ, ఆదిల్ బాషా, సుబ్రహ్మణ్యం, బాలు, వెంకట రమణ, వెంకటాచలం, సురేష్, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సదుం ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశం

విశాలాంధ్ర -సదుం : ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల అందరూ సహృదయంతో వ్యవహరించాలని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి అన్నారు .సోమవారం స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాత భవనంలో ప్రజలకు రోగులకు సిబ్బందికి ఇబ్బందిగా ఉండేదని చెప్పారు. కొత్తగా 8 కోట్లతో నిర్మించిన ఈ భవనంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు .సిబ్బంది తమ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కారిస్తామన్నారు వైద్యశాలలో ఎల్లప్పుడూ ఆహ్లాదకర వాతావరణం ఉండా లని చెప్పారు ఏఎన్ ఎం లు ఆశ వర్కర్లు ప్రభుత్వ వైద్యశాలకు రోగులు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కర్ రెడ్డి వైద్యశాల సుపరి డెంటల్ పుష్పకుమారి, కమిటీ సభ్యులు మురళి, రమాదేవి, సురేంద్ర రెడ్డి,పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీలో పాల్గొన్న టీడీపీ,జనసేన నేతలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్య పాలెం మండలం లోని తొండంబట్టు పంచాయతి లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం నాగనందపురం,ఎంజీ నగర్ యస్.టి. కాలని, ఎంజీ నగర్ అరుంధతి వాడ, సిద్దాపురం, అంబికాపురం, తొండంబట్టు పంచాయతి లో నాగనందాపురం గ్రామంలో 30మంది వైసిపి నాయకులు టీడీపీలో మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో చేరారు. నాగయ్య వైసిపి సర్పంచ్ అభ్యర్థి, టీడీపీలో హేమలత సమక్షంలో పార్టీలో కుటుంబ సమేతంగా చేరడం జరిగింది. సత్యవేడు టీడీపీనియోజకవర్గ ఇంచార్జి, అభ్యర్థి హెలెన్ కు ఓటు వేస్తే బాబు సీఎం చేసుకొని భావి తరాల భవిష్యత్ బాగు చేసుకోనే విధంగా ఆలోచించాలని అని మాజీ ఎమ్మెల్యే హేమలత ఇంటింటా తిరిగి వారి సమస్యలను తెలుసుకొంటు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరదయ్య పాలెం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి నాగరాజుయాదవ్, రావూరి భాస్కర్ నాయుడు, ఎం.పి.టీ.సీ.చెంగయ్య, లోకనాథం,ప్రభాకర్,జనసేన నాగనందాపురం గ్రామ అధ్యక్షుడు వసంత్ కుమార్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి తడ శ్రీను, టీడీపీ వరదయ్య పాలెం మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి , జనసేనా నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమూల్యమైన సేవలకు సీసీఎల్ పరిశ్రమకు ప్రశంసలు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం, సంత వేలూరు సచివాలయం పరిధిలో కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి ప్రశంసాపత్రం అందిం చారు. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులమీదుగా ప్రశంస పత్రం అందించి,సంస్థ ప్రతినిధి కిషోర్ ను దుశ్శాలువ తో సత్కరిం చారు.సంతవేలూరు రోడ్డు నుండి కువ్వాకొల్లి గ్రామం వరకు, సాధన వారి పాలెం రోడ్డును సిఎస్ ఆర్ సామాజిక భాద్యతలో భాగంగా ఏర్పాటు చేసినట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈ కార్యక్రమంలో ,వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి,వైసిపి మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ చిన్న,బుచ్చినాయుడు కంద్రిగ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,సర్పంచులు వేణుగోపాల్, శ్రీధర్ రెడ్డి , వీరభద్రం,చంద్రయ్య, సుబ్ర హ్మణ్యం,కిషోర్ ,ఎల్లవూరు రమణయ్య,సింగల్ విండో చైర్మన్ హరిబాబు రెడ్డిఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు,పంచాయతీ కార్యదర్శి హబీబ్,వైస్ ఎంపీపీ శ్యామల,వైసీపీ నాయకులు వినోద్ యాదవ్ శివ యాదవ్ ,మునిశేఖర్ యాదవ్ ,వైసీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు రుణం తీర్చుకుందాం

విశాలాంధ్ర-గుడుపల్లి: గుడుపల్లి మండల పరిధిలోని యమగాని పల్లిలో సోమవారం నాడు తెలుగు దేశం పార్టీ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చు కుందాం కార్యక్రమంలో భాగంగా యమగానిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి,కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిపల్లి మండలంలో తెలుగు దేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ప్రజలకు,గ్రామాలకు, పట్టణాలకు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ లక్ష ఓట్లమెజారిటీ లక్ష్యంగా మనమందరం పనిచేయాలని,కుప్పంను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చి యువతి,యువకులు విదేశాల్లో సైతం ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కన్వీనర్ జీఎం రాజు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఈ నాలుగున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.ఈ సందర్భంగా యామగానపల్లి గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు, తెలుగుదేశం పార్టీ కార్యక్రమం కావడంతోమహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిభాను మూర్తి,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు.

బాబు రెగ్యులర్ బెయిల్ టీడీపీ నేతల సంబరాలు

విశాలాంధ్ర - గుడిపాల : నారా చంద్రబాబు నాయుడు కి స్కిల్స్ స్కాం కేసులో రెగ్యులర్ బెల్ వచ్చిన సంగతి తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా గుడిపాల మండలంలోని ప్రధాన హైవే కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈరోజు సాయంత్రం టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు.

మదర్ తెరిసా సిబిఐ పాఠశాలకు జాతీయ ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : గ్లోబల్ టైయం ఫౌండేషన్ న్యూఢిల్లీ నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ కాన్ క్లావ్ 2023 నందు మండలంలోని లింగాపురం సమీప మదర్ తెరిసా సీబీఎస్సీ పాఠశాలకు ఉత్తమ మౌలిక సదుపాయాల కల్పన విభాగంలో జాతీ య అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ దేశంలోని టాప్ టెన్ స్కూల్ లలో ఒకటిగా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.

వడ్డెర సంఘ కోఆప్షన్ డైరెక్టర్గా ఎన్ రెడ్డప్ప

విశాలాంధ్ర -చిత్తూరు : చౌడేపల్లి మండ లంలోని దిగుపల్లి పంచాయతీ కొలింపల్లి గ్రామానికి చెందిన ఎన్ రెడ్డప్ప చిత్తూరు జిల్లా వడ్డెర సంఘ కో ఆప్షన్ డైరెక్టర్గా గౌరవ అధ్యక్షునిగా రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షుడు టి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఎం శేఖర్ కార్యదర్శి వరప్రసాద్ సమక్షంలో వడ్డెర సంఘ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఏకగ్రీవంగా చిత్తూరు జిల్లా కోఆప్షన్ డైరెక్టర్గా ఎన్నుకోవడం వల్ల మండలంలోని వడ్డెర సంఘ నాయకులు ఆనందం వ్యక్తం గతంలో ఐదు ఆరు సంవత్సరాల నుండి వడ్డెర కులస్తులకు పెన్షన్లు రేషన్ కార్డులు ఇంటి పట్టాలు ఇంటి స్థలాలు పేదలకు ప్రభుత్వం తరఫున ముందు నిలబడి అందరికీ అందేలా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి అందరికీ లబ్ధి చేయడంలో మంచి పేరు సంపాదించుకున్నాడు పేద విద్యార్థులకు బట్టలు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు ఉచితంగా తన సొంత నిధులతో అందరికీ పాఠశాల యందు ఇచ్చేవారు కొలింపల్లి గ్రామంలో కూడా దేవాలయాలు కూడా నిధులు అందించారు నిజాయితీగా వడ్డెర కులస్తులు వారికి సహాయ సహకారాలు అందించడంలో మంచి వ్యక్తి కావడంతో రాష్ట్ర అధ్యక్షులు పదవి ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు వెంకటరమణ శంకరప్ప నాగరాజా రామన్న పెద్దబ్బ పాల్గొన్నారు.

ఘనంగా గ్రంధాలయ 56వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు:పట్టణంలోని గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వార్షికోత్సవ వేడుకలను గ్రంథాలయ అధికారి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లా డుతూ ఎందరికో సామాజిక జ్ఞానాన్ని పెంపొందిస్తున్న గ్రంథాలయ వార్షికోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు గ్రంథాలయం వలన అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పొందడానికి కావాల్సిన పుస్తకాలన్నీ పొందుపరచడం జరిగిందన్నారు మరియు ముఖ్యంగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కొరకు కావలసిన అన్ని పుస్తకాలు ఉన్నాయన్నారు. గ్రంథాలయానికి వెళ్లి దినసరి పత్రికలను వారపు సంచికలను ప్రత్యేక పుస్తకాలను చదువు కోవడం వలన జ్ఞానం పెరుగుతుందని వారు పేర్కొన్నారు పట్టణం, మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదువుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ట్యాపరండ్ యూనియన్ నాయకులు జయరాం రెడ్డి ఖాదర్ బాషా తులసి నాయక్ నాసిఫ్ జాన్ తాండవ కృష్ణయ్య సలీం మాలిక్ పద్మావతమ్మ ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - నాయుడుపేట :ఆర్టీసీ బస్టాండ్ ప్రవేశ ద్వారము వద్ద అతివేగంతో బస్ డిపో లోనికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఓ వ్యక్తిని ఢీకొనడంతో, ఆవ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యాడు. స్థానికుల వివరాలు మేరకు సోమవారం తొట్టంబేడు మండలం,పిల్లమేడు పంచాయతీ, దయనేడు గ్రామానికి చెందిన గంధవల్లి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తన గ్రామానికి వెళ్లేందుకు నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకున్నాడు. ఇదే సమయానికి గూడూరు నుంచి తిరుపతికి వెళుతున్న గూడూరు డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా డిపో లోనికి బస్టాండ్ లోపలికి వచ్చింది. ప్రవేశద్వారం వద్ద నడిచి వెళ్తున్న సుబ్రహ్మణ్యం ను ఢీకొనడంతో అతను కింద పడ్డాడు. బస్సు టైర్లు సదరు వ్యక్తిపై ఎక్కడంతో అతను తీవ్ర గాయాలు పాలయ్యాడు. సమయానికి 108 వాహనం అందుబాటులో లేకపోవడం తో, చుట్టుపక్కల ఉన్న ప్రయాణికులు, స్థానికులు సహకారంతో అతనిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి సు సుబ్రహ్మణ్యం ను తరలించారు. నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.

విజయవంతంగా ముగిసిన గ్రంథాల వారోత్సవాలు

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలో ఉన్న గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి హేమ కుమార్నిర్వహించారు. నవంబర్ 14 వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, గ్రంథాల ఉద్యమకారులను స్మరించుట, కవి సమ్మేళనం సాహిత్య సదస్సు మహిళా దినోత్సవం డిజిటల్ గ్రంథాలయాలు విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కవులను సన్మానించడం వ్యాసరచన చిత్రలేఖనం మ్యూజికల్ చైర్స్ నీకు నచ్చిన పుస్తకం , గ్రంథాలయాల వల్ల లాభాలు మొదలగు పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బాలికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లత పాల్గొని విజేతలకు వారిచేత మీదుగా జ్ఞాపికలు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీప,యోగా గురు నందగోపాల్,హరినాథ్, బాలికోన్నత పాఠశాల విద్యార్థులు పురప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

యాక్టును వ్యతిరేకించిన పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - పలమనేరు : స్థిరాస్తుల వ్యవహారంలో సివిల్ కోర్టుల పరిధిని మినహాయించి ట్రిబ్యునల్స్ ఆశ్రయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన టైటిల్ రిజిస్ట్రే షన్ యాక్ట్ 27 ఆఫ్ 2023 తీవ్రంగా వ్యతిరేకి స్తున్నట్టు పలమనేరు కోర్టు న్యాయవాదులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. లక్ష్మీపతి ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఈ నూతన చట్టం ప్రకారం రైతులు నివాస స్థలాలు యజ మానులు తీవ్రంగా నష్టపోతారని స్థానికంగా అందుబాటులోని సివిల్ కోర్టు లను ఆశ్రయించే అవకాశాన్ని కోల్పోతారని స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ సందర్భంలోనే సంబంధిత అధికారులు హక్కులను నిర్ణయించే విధంగా ఈ చట్టం ఉందని సెక్షన్ 38 ప్రకారం పూర్తిగా స్థిరాస్తి హక్కులపై సివిల్ కోర్టులను ఆశ్రయించుటకు వీలులేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. లక్ష్మీ పతి, కుప్పరాజు, పరమశివప్ప, ఎల్ భాస్కర్, లోకేష్, రెడ్డప్ప, ఇర్షాద్, ఇబ్ర హీం, కృష్ణప్ప, రాజారెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మణ్, ప్రకాష్, మోహన్ రెడ్డి, షర్మిల, రవి, జగదీష్, ఫామిద్ భాష, బర్కత్, సుబ్బరామయ్య, ప్రకాష్, వెంకటేష్,రెడ్డి రమ్య,తదితరులు పాల్గొన్నారు.

పొనుగోటి రాజేష్ కుమార్‌కి డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల నియంత్రణ అధికారిగా పని చేస్తున్న పొనుగోటి రాజేష్ కుమార్ కి కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. రాజేష్ కుమార్ తిరుపతిలోని సాంస్కృతిక విశ్వవిద్యాలయం లో గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ వి రమేష్ బాబు పర్యవేక్షణలో ఎ స్టడీ ఆఫ్ సం పెరిస్టాల్టిక్ ఫ్లోస్ త్రూ చానల్స్ విత్ ప్రియాంబుల్ వాల్స్ లో డాక్టరేట్ ప్రధానం చేశారు. రాజేష్ కుమార్ కు డాక్టరేట్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరీక్షల విభాగం సిబ్బంది డాక్టరేట్ అందుకున్న రాజేష్ కుమార్ ను అభినందించారు.

ఆశా కార్యకర్తలకు సమ దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ విజయ్ చంద్ర సోమవారం ఆశాలకి సమ దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అంకితభావంతో పని చేస్తూ ఆరోగ్య సేవలు అందించాలని ఇంకా మెరుగైన సేవలు అందించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే ఆన్లైన్ సేవలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అనురాధ సూపర్వైజర్లు గోపి పుష్పలత వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

ఫైవ్ నీడ్స్ ఏపీ జగన్

విశాలాంధ్ర - గుడిపాల :గుడిపాల మండలం లోని 189 కొత్తపల్లి గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగన్ అన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ,ఎంపీపీ ప్రసాద్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ రమ్య , పార్టీ ప్రెసిడెంట్ జనార్దన్ , జేసియస్ కన్వీనర్ సాయి , కొత్తపల్లి సర్పంచ్ పెరిల్ల, కో ఆప్షన్ మెంబర్ కారుమేగం, వసంతపురం సర్పంచ్ రజనీకాంత్ ,రవీంద్ర రెడ్డి , సుధాకర్ నాయుడు , ధనిల్ , మోహన్ నాయుడు , సచివా లయ కన్వీనర్లు , గృహ సారథులు , వాలంటీర్స్ , మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని మండల కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేటలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాల సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అనేక సంక్షేమాలను జగనన్న అందిస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లక్ష నుంచి ఆరు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారని, ఇలాంటి సంక్షేమాలు మరిన్ని అందాలంటే జగనన్నే సీఎం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అదే విధంగా పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్న ఆదరించాలని, చంద్రబాబు మాయమాటలను నమ్మకండని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ రామూర్తి, ప్రభాకర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి చందురాజు. నాయకుడు సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర -ఐరాల : ఎర్ర వారిపాళ్యం మండలం, ఉదయ మాణిక్యం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సుధాకర్ పూతలపట్టు మండలం ఎగువ పాలకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఈయన విధుల నిమిత్తం స్వగ్రామం నుండి ద్విచక్ర వాహనంపై యధావిధిగా సోమవారం పాఠశాలకు వస్తుండగా పూతలపట్టు మండలం తేనేపల్లి తాటితోపు వద్ద ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలతో మృతి చెందాడు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పూతలపట్టు పోలీసులు తెలిపారు.

సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటిన గరం : చంద్రబాబు నాయుడు పర్మినెంట్ బెయిల్ రావడంతో తెలుగు తమ్ముళ్లు కృష్ణాపురం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం బాణ సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని కోర్టులు,ప్రజలు నమ్మడానికి తోడు బైల్ వచ్చిందన్నారు. 2024 లో చంద్రబాబు నాయుడు సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. డాక్టర్ థామస్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిధి, డ్యానియల్, పరందాం, మోహన్,హేమంత్ రెడ్డి, రవిరాజు, మనోవ,చెంగల్రాయల్, రుక్కుబాబు, వేలాయుధం, యుగంధర్, దాము, శేషాద్రి,తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం లో సోమవారం మీ ఇంటికి మీ థామస్ అనే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ తమ్ముడు నిధి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్ రాయ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, టిడిపి నాయకులు దాము, హేమంత్ రెడ్డి, చంద్రమోహన్, గంగాధరం, మనోవ, పరంధాం, రుక్కు బాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహంతో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని పుంగనూరు-బైరెడ్డిపల్లి రహదారిపై సోమ వారం కమ్మనపల్లి గ్రామస్తులు మృతదేహాన్ని రోడ్డున ఉంచి ధర్నా చేపట్టిన సంఘటన జరిగింది. కమ్మ నపల్లి గ్రామానికి చెందిన స్మశాన స్థలాన్ని పట్టాలు పంపిణీ చేశారని ఆరోపిస్తూ రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం నుండి స్మశాన స్థలంగా వినియోగించు కుంటున్న భూమిని ఇటీవల కొద్ది మందికి పట్టాలు పంపిణీ రెవెన్యూ అధికారులు చేపట్టారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు:- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు టపాసులు పేల్చి సీట్లు తినిపించుకొని సంబ రాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ న్యాయం ఆలస్యంగా అయినా గెలుస్తుందని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఈరోజు రుజువు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలీస్ గిరి సివిరెడ్డి రామయ్య రమణ ప్రసాద్ చంద్ర ఐ టిడిపి కుమార్ మాధవరెడ్డి ప్రసాద్ స్వామి రమణ పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ పై హర్షం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నైపుణ్యాభివృద్ధి కేసులో రాష్ట్ర హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల ఆ పార్టీ సీనియర్ నేత, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కేసుల్లో చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని బొల్లినేని జగన్నాథంనాయుడు అభిప్రాయపడ్డారు.

సిఎం సభను జయప్రదం చేద్దాం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మత్స్యకారుల అభివృద్ధి కొరకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో నరసింహారావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు ఎమ్మెల్యేకు కోనేటి ఆదిమూలం హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తడ మండలం మాంబట్టు పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభను ప్రతి అధికారి బాధ్యతగా జన సమీకరణలో పనిచేయాలన్నారు, అధికారులకు బాధితుల అప్పగించిన వాటిపై శ్రద్ధ వహించి గ్రామాలలో బస్సులు అందుబాటులో ఉంచి సభా ప్రాంగణమునకు 9 గంటలకు చేరుకునే విధంగా బాధ్యత చూపాలన్నారు, కేటాయించిన బాధితులపై నిర్లక్ష్య వహించకుంటూ తిరిగి గృహాలకు చేరుకునేంతవరకు మండల స్థాయి అధికారులు పర్యవేక్షణలో కొరవడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ కె ఎం రాజా, వెంకటయ్య యాదవ్, శంకరయ్య యాదవ్, కేతారి హరిప్రసాద్, వెస్ట్ వరత్తూరు సర్పంచ్ దయాకర్, అన్ని శాఖల వారు హాజరయ్యారు,

సత్యమే విజయం సాధించింది

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విషయంలో కొద్దిగా ఆలస్యమైనా సత్యమే విజయం సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నైపుణ్యాభివృద్ధి కేసులో రాష్ట్ర హైకోర్టు చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. ఈ కేసుల్లో చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని గాలి చలపతి నాయుడు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీతికి పాల్పడలేదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారే తప్ప... తన సొంత ఆస్తులు పెంచుకోవాలని ఆయన ఏనాడూ ఆరాట పడలేదన్నారు. అందుకే ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గాలి చలపతినాయుడు విజ్ఞప్తి చేశారు.

టిడిపి మహిళా కార్యకర్తకు పులివర్తి వినీల్ నివాళి

విశాలాంధ్ర- పాకాల : పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ ఊటువంక గ్రామానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్త రమాదేవికి చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ నివాళులర్పించారు. సోమవారం ఆమె మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వినీల్ రమాదేవి ఇంటికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు నాయకులు రెడ్డి ప్రసాద్ ,వాణి ప్రసాద్ ,చలపతి, బాలాజీ పాల్గొన్నారు.

56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల శాఖ గ్రంథాలయం నందు 56వ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి ప్రారంభమై 20 తేది సోమవారం ముగింపు కార్యక్రమం ఘనంగా గ్రంథాలయ అధికారి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమల, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి,సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాబృందం అధ్యక్షులు జీను రాజశేఖర్ గాయకులుగా వారోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా గ్రంథాలయ సంస్థ తరపున ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

వైసీపీ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యం

(ఫోటో 46)

విశాలాంధ్ర -చిత్తూరు: వైసీపీ పాలనలోని అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి , వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం ఎర్ర పాపి రెడ్డి గారి పల్లెలో సోమవారం వైఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి సమగ్రంగా వివరించారు. . ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదాన్ బి, ఎంపీ మిథున్ రెడ్డి పిఏ బాలకృష్ణంరాజు, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష, వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్,ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, నాయకులు దామోదర్ రెడ్డి, మోహన్ రెడ్డి ,శ్రీధర్, గోవిందరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించే ఎఫ్ ఆర్ ఎస్ యాపను రద్దు చేయాలని సోమవారం చిత్తూరు కొంగారెడ్డిపల్లి లో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు -ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.నాగరాజు, అంగన్వాడి యూనియన్ల జిల్లా కార్యదర్శులు షకీలా, ప్రేమ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. అదేవిధంగా లక్షలాదిమంది లబ్ధిదారులకు బాలింతలకు నష్టం చేకూర్చే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు- ఏఐటియూసీ -ఐఎఫ్టియు ల ఆధ్వర్యంలో అంగన్వాడీలు మరో పోరాటానికి సిద్ధమయ్యారని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 23న జిల్లా కేంద్రాలు, రెవిన్యూ డివిజన్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, 25 నుంచి 28 వరకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు, డిసెంబర్ ఒకటి నుంచి లబ్ధిదారులలో విస్తృతమైన ప్రచారం అనంతరం డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని ఈ కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేసి అంగన్వాడీల సత్తా ఏంటో చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజని, కార్మిక నాయకులు రమాదేవి మనీ లతోపాటు అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్ వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సోమవారం సీఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నేత గంధం మణి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామంటూ శాసనమండలిలో ఆ శాఖా మంత్రి హామీ ఇచ్చి నాలుగేళ్లు గడిచిపోతున్న కార్యరూపం దాల్చలేదన్నారు. అంగన్వాడిల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిం చుకుంటే డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంటు రామకృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవతి, పుష్ప, మునిలక్ష్మీ, రాధ, శారద పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - నారాయణవనం : స్థానిక మండల కేంద్రంలోని నారాయణవనం 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రాజు మరియు మండల విద్యాశాఖాధికారి గోవింద స్వామి పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పాలు పోటీలు నిర్వయించ చారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రము మరియు షీల్డును అందచేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు మాట్లాడుతూ చిన్నతనం నుండి పిల్లలను గ్రంథాలయపట్ల అవగాహనా కలిగించి గ్రంథాలయపట్ల అలవాటు చెయ్యాలన్నారు గ్రంథాలయం, మరియు పుస్తకాల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమం నందు జడ్పీ బాయ్స్ ఎచ్ ఎమ్ కే . సులోచన ,జడ్పీ గర్ల్స్ ఎచ్ ఎమ్ యం శశికళ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రంథాలయాధికారి జీవన్ పాల్గొన్నారు.

రైతులకు నష్టం వాటిల్లకూడదు : తహసిల్దార్

విశాలాంధ్ర -బాలాయపల్లి : రీ సర్వేలో రైతులకు ఎటువంటి పరిస్థితుల్లో నష్టం జరగకుండా ప్రత్యేకమైన నిఘా ఉండాలని తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వేపై సర్వేయర్ల కు,రెవెన్యూ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా రైతులకు నష్టం జరగకుండా ఎవరైతే భూమిలో సాగు చేస్తున్నారో వారి వివరాలు తో పాటు క్షుణ్ణంగా పరిశీలించి వాళ్లకి జీటీ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఇప్పటివరకు సర్వే ఎంత శాతం జరిగింది,ఇంకా ఎంత శాతం జరగవలసి ఉందో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణ, మండల సర్వేయర్ శరత్, వీఆర్ఓ లు ,సర్వేయర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్లను తొలిదశలో గుర్తిస్తే నయం చేయొచ్చు

: డాక్టర్ గౌరినేని రమాదేవి

విశాలాంధ్ర - రేణిగుంట : క్యాన్సర్లను తొలిదశలో గుర్తిస్తే నయం చేయొచ్చని అమర ఆసుపత్రి ఎం.డి., డాక్టర్ గౌరినేని రమాదేవి తెలిపారు. అమర ఆసుపత్రిలో ప్యాంక్రియాస్ మరియు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ పై అవగాహన సదస్సును సోమవారం ఆసుపత్రి యాజమాన్యం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తిస్తే నివారించొచ్చని, వాటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు, అధిక ఒత్తిడి, పంటలపై రసాయన ఎరువులు వాడకం పెరగడంతో ఎంతో మందికి క్యాన్సర్ తదితర జబ్బులు వస్తున్నాయని తెలిపారు. సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ ముని కృష్ణ మాట్లాడుతూ పండ్లు మరియు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని, సోడియం తక్కువగా ఉన్న ఆహారాన్ని తినాలని అన్నారు. ధూమపానం మరియు పొగాకు మందు వాడడం హానికరమని తెలిపారు.అమర్ హాస్పిటల్ లో 999 రూపాయలకే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కి సంబంధించిన టెస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమర హాస్పిటల్ నందు అధునాతన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స 95% మంచి ఫలితాలను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ వేణుగోపాల్, మార్కెటింగ్ మేనేజింగ్ నరసింహారావు, పిఆర్వో ముని నాదం డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తోనే ప్రజా సంక్షేమం: సివిరెడ్డి



విశాలాంధ్ర - పుంగనూరు: టిడిపి పార్టీ తోనే ప్రజలకు సంక్షేమ అందుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సివిరెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున మండలంలోని సింగరిగుంట గ్రామంలో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది గ్రామంలో ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ... అందించిన అభివృద్ధి సంక్షేమంపై వివరించడం జరిగింది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందని వారు తెలిపారు మినీ మహానాడు లో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని తద్వారా యువతకు మహిళలకు బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో రావడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి గంగాధరం అంజిరెడ్డి శంకర్ రెడ్డి దామోదర్ సుబ్బు వెంకటస్వామి అమరేష్ రెడ్డి బాల మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం గొంగివారిపల్లె ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారి తెలుపుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు .ఈ నెల 14 నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వార్షికోత్సవం సోమవారం నాటికి ముగిసాయి. ఈ సందర్భంగా గోగివారిపల్లె ,చింతపర్తి వారి పల్లెలోని బి డి సి ల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో సోమవారం నాడు విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా
సకాలంలో పరిష్కారం చూపాలి:డిఆర్ఓ

విశాలాంధ్ర – తిరుపతి : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల కు అర్థవంతంగా పరిష్కారం చూపాలని డిఆర్ఓ పెం చల కిషోర్ అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉద యం కలెక్టరేట్ లో నిర్వ హించిన స్పందన కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్ తో కలిసి ఏపిఐఐసి శ్రీనివాసులు, ప్రోటో కాల్ భాస్కర్ నాయుడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి న అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. మొత్తం 147 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరిం చాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించినజిల్లా అధికా రులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

సుస్థిర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం: మాజీ మంత్రి

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : సుస్థిర అభివృద్ధి చేపట్టడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీమంత్రి ఎన్ అమర్నాథరెడ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్ర మంలో భాగంగా సోమవారం మండలంలోని ఆలపల్లి, గొల్ల చీమన పల్లె గ్రామపంచాయతీలోని గ్రామా లలో పర్య టించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గత తెలు గుదేశం ప్రభుత్వంలో తాను మంత్రిగా మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధికి సిమెంటు రోడ్లు, ఎల్ఈడి లైట్లు, తాగునీరు సాగునీరు పనులు మరియు విద్య ఆరోగ్యానికి సంబంధించిన భవన నిర్మాణ పనులు, చేపట్టినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి రోడ్లు నిర్మాణం గానీ కాలువలు నిర్మాణం గానీ ఇతర సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు ఏవి జరగడంలేదన్నారు. అదే విధంగా నిరుద్యోగ ఉపాధి పథకాలు ఏవి అమలు కావడంలేదని అన్నారు. మండ లం లోని అతి ప్రాముఖ్యమైన కైగల్ ప్రాజెక్టు నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారం భించే సమ యానికి ఎన్నికలు రావడం జరిగి ందని, అనం తరం ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు సంబం ధించి ఎలాంటి చర్య లు చేపట్టకపోవడం దురదృష్ట మని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్‌గౌడ్, కార్యదర్శిసుబ్రహ్మణ్యం శెట్టి, నాయకులు సుబ్బారెడ్డి, తదితర నాయకులుకార్యకర్తలుమహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ నిరాహార దీక్షలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర– తిరుపతి : అగ్రి గోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి సిపి ఐ పార్టీ కార్యాలయం నందు సమావేశం జరిగినది,ఈ సమా వేశానికి తిరుపతి జిల్లా అధ్యక్షులు బెల్లం కొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బివి చంద్రశేఖర్‌రావు హాజరై మాట్లాడుతూ ప్రతి పక్ష నేతగా ఉన్న జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే 3నెలలులో 20, వేల భాధితులకు,6, నెలలలో మొత్తం భాధితులకు డబ్బు చెల్లి స్తామని నమ్మ బలికిన విషయం గుర్తుచేసారు, అగ్రిగోల్డ్ భాధి తుల సమస్య తెలియపరుచుట కోసం అధికారంలోకి వచ్చాక అప్పోయింట్మెంట్ ఇవ్వలేదని ఇది ద్రోహం లాంటిదని తెలియ చేసారు,ఎమ్ ఎల్ఎలకు, మంత్రులకు వినతి పత్రము ఇవ్వ దానికి వెళ్లే డబ్బులు ఇచ్చేశామని కోపగించు కొంటు న్నారు, జిల్లా అధ్యక్షులు బెల్లం కొండ శ్రీనివాస్ మాట్లా డుతూ గతము లో చనిపోయిన భాదితులకు ఐదు లక్షలు రావ డానికి, పది ఇరవై వేలలోపు వారికి 906, కోట్లు రావడానికి అసో సియే షన్ పోరాట ఫలితమని తెలిపారు, గణేష్ వనం ప్లాట్స్ పరిష్కా రం కొరకు, పూర్తి మొత్తాలను రాబట్టుటకు సమిష్టి ఐక్యత తోనే సాధ్యమన్నారు,కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఉద్య మాల్లో ప్రతి ఒక్క భాధితుడు భాధ్యతగా పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో జయంతి, జయచంద్ర, ఈశ్వ రయ్య, రఘు,భాస్కర్‌రెడ్డి,శకుంతల,మునిరత్నంరెడ్డి,సుధాకర్,తదితరు లు పాల్గొన్నారు.

డిసెంబర్ 23 నుంచి జనవరి 1 వరకు వైకుంఠదర్శనం

విశాలాంధ్ర – తిరుపతి : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. నిఘా, భద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో పాటు, తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుచేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చంటి పిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు మినహా ఇతరుల నుండి ఈ పది రోజులపాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా 2.25 లక్షల రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నవంబరు 10న విడుదల చేశామన్నారు. తిరుపతిలోని సర్వదర్శనం కౌంటర్లలో డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామని తెలిపారు. భక్తుల కోసం రోజుకు 7 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్నప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సమీక్షలో టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ–2 జగదీశ్వ ర్‌రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఆయన సతీమణి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవిస్ రామారావు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బియ్యపు పవిత్రారెడ్డి, ఏఈవో ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దుచేయాలి

అంగన్ వాడీ కార్యకర్తలు ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



విశాలాంధ్ర – చంద్రగిరి : చంద్రగిరిలో ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి యూనియన్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు కే నాగరాజమ్మ ఎన్.నాగరాజు (ఐ ఎఫ్ టి యు) అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు (ప్రేమ– గంగా (సిఐటియు) అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీలు పిడి విజయలక్ష్మి గారికి అలాగే చంద్రగిరి ఐసిడిఎస్ ఆఫీసర్ కి డిసెంబర్ 8 నుంచి సమ్మెలోకి వెళుతున్న సమ్మె నోటీసులు ఇచ్చి చర్చించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. అదేవిధంగా లక్షలాదిమంది లబ్ధిదారులకు బాలింతలకు నష్టం చేకూర్చే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ –ఐ ఎఫ్ టి యూ ల ఆధ్వర్యంలో అంగన్వాడీలు మరో పోరాటానికి సిద్ధమయ్యారని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 23న జిల్లా కేంద్రాలు, రెవిన్యూ డివిజన్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, 25 నుంచి 28 వరకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు, డిసెంబర్ ఒకటి నుంచి లబ్ధిదారులలో విస్తృతమైన ప్రచారం అనంతరం డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని ఈ కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేసి అంగన్వాడీల సత్తా ఏంటో చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాతమ్మ మంగమ్మ నాగమల్లేశ్వరి ఎల్లమ్మ అరుణ తిరుపతి జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఐక్య కార్యచరణ సమితి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర –పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని సోమవారం ఉదయం ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా నగరి నియోజకవర్గం పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వర మంగళం పంచాయతీ నందు అం చనా వ్యాయామం రూ. 21.80 లక్షల రూపాయలతో రైతుల అభివృద్ధి కోసం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర మును సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సంద ర్భం గా పరమేశ్వర మంగళం రైతు సోదరులు, గ్రామ ప్రజ లు మంత్రి గజమాలతో ఘన స్వాగతంతో పలికారు ఈ కార్యక్ర మంలో మండలం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీ సీలు, సర్పంచులు, అధికారులు, పార్టీ కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, వైయస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు సాధనకై సిద్ధం కండి

హమాలీ యూనియన్ తిరుపతి ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి : ఎన్.డి.రవి

విశాలాంధ్ర – చంద్రగిరి:లో మండల హమాలీ వర్కర్స్ యూని యన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ప్రథమ మహాసభను తిరుపతి నగరంలో డిసెంబర్ 3 ,4 తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో హమాలీ కార్మికులు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో యావత్తు హమాలీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని హమాలి కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర సమ స్యలపై ఈ మహాసభలో చర్చించి పోరాట కార్యక్ర మాలకు రూపకల్పన జరుగుతుందన్నారు. అందుకోసం హమాలీ కార్మి కులందరూ పెద్ద ఎత్తున తిరుపతి బైరాగి పట్టెడ వద్ద గల గంధమనేని శివయ్య భవన్ లో జరిగే హమాలీ యూనియన్ మహాసభకు పెద్ద ఎత్తున చంద్రగిరి నుండి కదిలి రావాలి అనిఆయనపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోజిల్లానాయకులు బాబు,సుబ్రమణ్యం,వెంకటేష్,సుధీర్,కిషోర్‌పాల్గొన్నారు.

క్రికెట్ అభిమాని జ్యోతి కుమార్ యాదవ్ మృతి పట్ల దిగ్భ్రాంతి

నివాళులు అర్పించిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర– తిరుపతి రూరల్ : ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్స్‌లో ఇండియా ఓటమిని జీర్ణించుకోలేని క్రికెట్ అభిమాని జ్యోతి కుమార్ యాదవ్ మృతి చెందడం పట్ల తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం తిరు పతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన జ్యోతి కుమార్ యాదవ్ నివాసం వద్దకు చేరుకున్న మోహిత్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

టీటీడీకి ఉత్తరాది మఠం పీఠాధిపతి అభినందనలు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ :తిరుమల లోని పార్వే టి మండపాన్ని అత్య ద్భుతంగా నిర్మించారని ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థ స్వామీజీ కితాబిచ్చారు. టీటీడీ నూత నంగా నిర్మించిన పార్వేటి మండపాన్ని స్వామీజీ సోమవారం సంద ర్శించారు. పురాతన కళలను కాపాడేలా పార్వేటి మండపాని పున :రుద్ధరణ చేయడంపై టిటిడిని ప్రశంసించి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఇంజ నీరింగ్ విభాగం అధికారులు ఉత్తరాది మఠం పిఠాధిపతికి పార్వేటి మండపం నిర్మాణంలోతీసుకున్నజాగ్రత్తలు,ప్రత్యేకతలను వివరించారు.